“అల్లాహ్ యొక్క ఒక దాసుడు, అల్లాహ్ యొక్క మరొక దాసుడుని (అతని తప్పులను) ఈ ప్రపంచములో కప్పి ఉంచితే, పునరుత్థాన దినమున అల్లాహ్ అతడిని (అతని తప్పులను) కప్పి ఉంచుతాడు.”

అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఇలా ఉల్లేఖిస్తున్నారు: “అల్లాహ్ యొక్క ఒక దాసుడు, అల్లాహ్ యొక్క మరొక దాసుడుని (అతని తప్పులను) ఈ ప్రపంచములో కప్పి ఉంచితే, పునరుత్థాన దినమున అల్లాహ్ అతడిని (అతని తప్పులను) కప్పి ఉంచుతాడు.” [ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధంగా దీనిని విశదీకరిస్తున్నారు. ఏ విషయంలోనైనా ఒక ముస్లిం తన తోటి ముస్లింను కప్పి ఉంచితే, తీర్పుదినమున అల్లాహ్ అతడిని కప్పి ఉంచుతాడు - ఎలాగైతే ప్రతి పనికి దానికి తగిన ప్రతిఫలం ఉంటుందో. అల్లాహ్ అతడిని కప్పి ఉంచుట అంటే అతడి తప్పులను, పాపాలను తీర్పుదినమున అక్కడ సమావేశపరచబడిన వారందరి ముందు వెల్లడించక పోవడం కావచ్చు; లేదా ఆ తప్పులకు, పాపాలకు అతడిని బాధ్యుడిని చేయకుండా, తీర్పుదినమున వాటిని అతనికి తెలియ పరచకుండా ఉండిపోవుట కావచ్చు.

http://sunnah.global/hadeeth/te/show/3777